## మాటల తీరుతెన్నులు

పోయినవట. అప్పటినుండీ హంగేరియనులు ధైర్యమూ పరాక్రమమూ కలవారుగా పరిగణింపబడుతూ వచ్చారు. ఈ విశ్వాసాలు తిరిగి 18 వ శతాబ్దములో తారుమారయినవి. ఈ తారుమారులు చరిత్రలో రెండు మూడు పర్యాయములు జరిగినవని ఆ శాస్త్రజ్ఞుడు నిరూపించాడు.

ఇరుగుపొరుగులనుగురించి గానీ, బంధువులు దేశస్థులనుగురించిగాని, విదేశీయులనుగురించి గాని మనకుతోచినది తోచినట్టుగా వ్యక్తము చేసినందువల్ల చాలా ప్రమాదాలు ఉన్నాయి. అందులోనూ శ్రోతలలో అటువంటివా రెవరైనా ఉంటే మరింత ప్రమాదము. ఎవరిని గురించిగానీ ప్రత్యక్ష పరిచయము లేకుండా ఇతరులు నిర్ణయించిన విశ్వాసాలనూ నమ్మకాలనూ అంధానుకరణముగా అవలంబించటములో విదేశీయులను గురించి మరింత జాగ్రత వహించటము మేలు. ప్రపంచములోని మానవులందరూ ఏకమై సుహృద్భావముతో సోదరులవలె మెలగితేగాని, జగత్కల్యాణము సిద్ధించదని ఈనాడు అన్నిదేశాలూ ఆమోదించాయి. వ్యక్తుల మధ్య సుహృద్భావము కలగటానికీ పెంపొందటానికీ ఒకరినిగురించి ఒకరు చక్కగా తెలిసికొని ఉండాలి. వారిలో ఉన్న మంచినే గ్రహించాలి. దానినే అందరికీ తెలియజెప్పాలి. ఈ సూత్రాలను అందరూ ఆచరించినట్లయితే ప్రపంచములో-దేశాలమధ్య, జాతులమధ్య, మతాల మధ్య, వ్యక్తుల మధ్య - వైరాలు, వైమనస్యాలు, విరుద్ధభావాలు నశించి, పరస్పర సుహృద్భావాలు అంకురించి పెంపొందుతాయనటములో సందేహము లేదు. ఈ భావాలు ఉద్భవించటానికి నిష్కల్మషమైన వాతావరణము అతిముఖ్యమైనది. ఇటువంటి వాతావరణము భావిపౌరులయిన బిడ్డలకు కలిగించటము చాలా అవసరము. దీనికి ఇండ్లలోతలిదండ్రులూ, పాఠశాలలలో ఉపాధ్యాయులూ బాధ్యత వహించవలసినవారు. వీరిపైన ప్రపంచశాంతి ఆధారపడి ఉన్నది.

★

---


## శరత్ సాహిత్యము

40 విడి పుస్తకాలుగానూ ముచ్చటగొలిపే బైండ్లుగల 14 సంపుటములుగాను వచ్చాయి. సెట్టు రు. 72-8-0.

ఇంకా ఇతర వివరాలకు

దేశికవితా మండలి, విజయవాడ-2.


వనితాలోకం:

# వారు ముగ్గురు

ద్వివేదుల విశాలాక్షి

తెల్లవారి లేచేసరికి పాడుపడ్డ దెయ్యాల కొంప ముందర అలికి ముగ్గులున్నాయి. ఇదిమాసి ఆ గ్రామప్రజలు ఆశ్చర్యాందోళనలతో ఒకరిముఖాలొకరు వింతగా మాసుకొన్నారు. నాకు తెలియదంటే నాకు తెలియదన్నట్లు అందరికళ్లూ ఒక్కమారు కలుసుకొన్నాయి. నిజానికిది అంత ఆశ్చర్యం ఆందోళన పడవలసినంత గొప్పసంగతి కాదు. పట్టణాలలో అయితే పొరుగువారి ఇల్లు తగులపడుతున్నా ఇంకా తమ దాకా రాలేదుకదా అని వూరుకొంటారు. ఒకరి మంచి చెడ్డలలో, కష్టసుఖాలలో మరొకరికి ప్రమేయం ఉండదు. ఇతరుల పనిపాట్లలో జోక్యం కలిగించుకొనే తీరికకూడా వారికుండదు. కాని పల్లె ప్రజలుమాత్రం వూరిలో వున్న వారందరి భాగ్యతా తమ భుజస్కంధాలమీద వున్నట్లే భావిస్తారు. పూర్వపు రోజులలో ఈ భావనే ఎంతో సహాయకారిగా వుండి పల్లెలలో ఐకమత్యం, సంఘజీవనం ఎంతో సంతృప్తికరంగా వుండేవి. కాని నేడు ఈభావనే పల్లెలకు చీడపురుగులా అంటుకుని శాంతి అనే పదానికి తావు లేకుండా గ్రామజీవనాన్ని కల్మషంచేస్తున్నది.

ప్రతి గ్రామంలోను వార్తాహారులవంటి వారు కొందరైనా వుండకమానరు. వీరికి ఎవరిఇంట్లో ఏమిజరిగినా, ఎవరిమనస్సులో ఏమివున్నా, ఎలాగైనా కూపీతీసి, అసలు వృత్తాంతానికి మరి నాలుగు కల్పించి జనబాహుళ్యానికి అందచేయందే నిద్రరాదు.

దెయ్యాలకొంప ముందర ముగ్గులు మాడగానే కామమ్మ సోమమ్మ బయలుదేరేరు విషయాన్వేషణకి.

"ఏమండోయి! ఎవరున్నారు ఇంట్లో? దెయ్యాలా, దేవతలా, మనుష్యులా?" అని దండకంలా చదువుతున్నాది కామమ్మ. ఆమె మాటలు ఇంకా పూర్తికాక మునుపే, లోపలున్నవారు తలుపు తెరుచుకొని బయటకొచ్చారు. వచ్చినవారు ముగ్గురూ స్త్రీలే. అందులో మధ్యనున్న ఆమె మిగతా ఇద్దరికన్నా కొంచెం పెద్దదానిలా కన్పిస్తున్నాది. రమారమి ముప్ఫై యేళ్లుండవచ్చు అనుకున్నాది సోమమ్మ. మిగతా యిద్దరికి ఇరవై, పాతిక ఆమధ్యనుంటాయి అనుకొంది కామమ్మ. ఆ ముగ్గురు స్త్రీలు జెండా అంచుగల ఖద్దరు చీరలు కట్టుకున్నారు. వంటిని అట్టే అలంకారాలు లేకపోయినా వున్న రెండేసి గాజులు, మెళ్లో గొలుసు తళతళ మెరుస్తున్నాయి. వారు ముగ్గురు అంతఅందకత్తెలని చెప్పలేకపోయినా అనాకారులు మాత్రం కారు. లక్ష్మీకళ ముగ్గురి ముఖాలలోను తాండవిస్తున్నాది. వారు ముగ్గురు ఐక్యకంఠంతో "రండి మామ్మగారు" అని పలకరించేరు.

"మీరు ఈ యింట్లోకి రాత్రే వచ్చేరులాగుందే?" అన్నాది కామమ్మ ఒక్క అడుగైనా ముందుకి వేయకుండానే.

"అవునండి. నిన్న రాత్రే వచ్చేము" అన్నాది ఆ ముగ్గురిలో పెద్దది. అంతేకాని ఎందుకొచ్చేరో, ఏ వూరునుంచి వచ్చారో, ఎవరెవరు వచ్చారో ఏమీ వివరంగా చెప్పనందుకు మండిపడ్డాది సోమమ్మ తనలో. కాని వారి వేషాలనుబట్టి, అంటీ అంటనట్టున్న సమాధానాలనుబట్టీ పట్నంనుండే వచ్చేరని, అందులోను రాత్రి రైలులో ముగ్గురూ ఆడవాళ్లే వచ్చారు కాబట్టి, చదువుకొని ఇల్లూ వాకిలీ పట్టకుండా తిరిగే రకమని గ్రహించుకొన్నాది సోమమ్మ.

ఇల్లు నాల్గుమూలలా కలయమాసింది. అన్నీ పరిశుభ్రంగా, నీటుగా ఎక్కడివక్కడ అమర్చివున్నాయి. ఒక్కరాత్రిలో ఆ దెయ్యాల కొంపని అంత బాగా చేసేరంటే...ఒకవేళ వీళ్లుకూడ దెయ్యాలు కారుగదా? అనుకొంది. ఆమాట తోచగానే ఆమె కాళ్లు గడగడలాడి మరి నిలబడలేకపోయింది. "రావే కామమ్మా! మరి మనకు పనీ, పాటూ లేదా" అంటూ ఇవతలబడింది.

ఇవతలబడి సరాసరి నీలాటి రేవుకే బయలుదేరింది. సగము దూరము వచ్చేదాకా తను బిందె తేలేదన్న సంగతే ఆమెకు స్పృహ రాలేదు. ఇంటికి వెళ్లి బిందె తెస్తూ మరోమాటు చూసింది, ఆ పాడుకొంప

వైపు. ఆ ముగ్గురు యువకులూ పెరటిలోని గడ్డీ, గాదరా పీకి పారవేసి పెరడు శుభ్రపరుస్తున్నారు. చదువుకొన్నవాళ్ళకి ఈ ఓపిక వుంటుందా, అని ఆశ్చర్యపోయింది సోమమ్మ. నిజంగా వీళ్ళు దెయ్యాలేమో? అని మళ్ళా జ్ఞాపకానికొచ్చి ఒకటే పరుగు తీసింది నీలాటి రేవుకు.

"ఒసే పేరమ్మా! కన్నమ్మా, నిన్నేనే గున్నమ్మా! మన వూరికి కామినీ భూతాలు ఒచ్చేయ్యరా... కామినీ భూతాలు. నిన్న రాత్రే దెయ్యాల కొంపలో దిగేయి. ఇక మనమందరం పోతే పోవాలి కాని అవి మాత్రం ఆ కొంపను వదిలేలా లేవు అప్పుడే ఇల్లంతా ఎంత బాగుచేసుకొన్నాయి పెరట్లో మొక్కలుకూడ నాటుతున్నాయి." అన్నాది సోమమ్మ.

"ఎలాగ మరి కామమ్మొదినా మన భూతాల పేరయ్య కూడా ఊళ్ళో లేడు. వారం పదిరోజులకి గాని రానని చెప్పి నిన్ననే వూరికి వెళ్ళేడు. ఈలోగా ఈ దెయ్యాలు మన లందరినీ తినేస్తాయేమో?" అన్నాది భయంగా కన్నమ్మ.

గున్నమ్మ గొంతు బాగా తగ్గించి "మన మాటకేమే; ముందర మగవాళ్ళను కాచుకోవాలి. అవి కామినీ భూతాలు" అన్నాది.

"అయ్యో! అలాగా. నాకేం దారమ్మా. తల్లీ మా కొలమ్మా నా పసుపు, కుంకాన్ని నిలిపేవంటె నీ జాతరనాడు నీకు పసుపు కుంకము పంపుకొంటాను, నీదే భారం తల్లీ! అని గ్రామదేవతకి దండం పెట్టి యింటికి బయలుదేరింది కన్నమ్మ. దెయ్యాల భయంతో గుండెలు పీచుపీచుమంటున్నా, ఇళ్ళలో పనులు తప్పవని మెల్లగా బయలుదేరారు ఆ గ్రామస్త్రీలు నీలాటి రేవునుండి.

* * *

అప్పుడే దెయ్యాలు వూరిలో దిగి మూడు రోజులయింది. కాని ఇప్పటిదాకా అవి ఎవరికీ ఏహానీ చెయ్యలేదు. అసలు ఆగడపదాటి ఇవతల కాలు పెట్టనేలేదు. అవి ఆయింట్లో ఏమి చేస్తున్నాయో చూద్దామని వుద్దేశమున్నా, గుమ్మాలకి, కిటికీలకి వున్న తెరలమూలాన గ్రామస్థులకు వీలుకాలేదు. ఇంట్లోకి వెళ్ళడానికి అందరికి హడలే. ఈ భయం ఆడవాళ్ళనుండి మొగవాళ్ళదాకా ప్రాకింది. ఆ వూరిలోకల్లా బహు నిబ్బరమైనవాడు, చదువుకొన్నవాడు అయిన గ్రామమునసబు రంగారావు వూళ్ళో లేడు. నాలుగోనాటికి అతను వూరినుంచి వచ్చేసరికి, దెయ్యాలు వంకర కాళ్ళు, సొట్టచేతులు వూపుకొంటూ ఎలా వచ్చినదీ; అందరు చూస్తుండగానే ఆ పాడు ఇల్లు ఎలాగ నీటుగా మారిపోయిందీ, కళ్ళకు కట్టినట్లు వర్ణిస్తూ చెప్పేరు సోమమ్మ, కామమ్మ అతనితో.

వీళ్ళమాటలు లెక్క చేయకపోయినా




మీరు కునుకు తీస్తున్నపుడు కూడ

మీ శక్తి వ్యయమవుతూనే ఉంది

గ్లూకోవిటా వ్యయమైన శక్తిని మరల చేకూర్చుటకు ఎలా సహాయపడి
మీకు చురుకుతనము, ఉత్సాహముల నిచ్చును

రాత్రింబగళ్లు ప్రతిక్షణమూ, మీరు విశ్రమిస్తున్నా కూడ మీ శక్తి వ్యయమవుతూనే ఉంది. మీ నిత్యపు పనులకు తోడు నిరంతరమైన యీ శక్తి వ్యయముకూడ కూడితే మీ దేహబలము తగ్గిపోవును కనుక అదనపు శక్తి కలిగించే మార్గము మీకు అవసరము. దీనికి గ్లూకోవిటా పుచ్చుకొనుటకంటె మంచిది లేదు.

గ్లూకోవిటా పుష్టిని కలిగించే ప్రకృతిసిద్ధ ఆహారమగు శుద్ధమైన గ్లూకోజు. దీనిలో విటమినులు లోహాదులు కలవు. రోజూ రెండు చెంచాల గ్లూకోవిటాను టీ, కాఫీ లేక ఒక చల్లని పానీయములో కలిపి పుచ్చుకొనండి.

గ్లూకోజు అత్యంత సులభముగ జీర్ణమగును. మరియు తక్షణము శక్తిని కలిగించును. ఇండియా అంతటా యీ మధ్య సేకరించిన లెక్కలనుబట్టి, 10 మంది డాక్టర్లలో 9 గురు దీనినే క్రమంగా వాడమంటారని తెలిసింది.




ఈ నిత్యకృత్యాల్లో ఎంత శక్తి మీరు వినియోగిస్తున్నారో చూడండి!

(ప్రతీ పని, దానిలో వ్యయమవుచున్నంత శక్తిని కలిగించుటకు కావలసిన గ్లూకోజు పరిమాణముతో కొలవబడింది)




కునుకు తీస్తున్నపుడు ఒక గంటకు 1 ఔన్సు



నాటకంలో నటిస్తున్నపుడు ఒక గంటకు 10 ఔన్సులు వరకు



కారును తోస్తున్నపుడు ఒక గంటకు కనీసము 15 ఔన్సులు

గ్లూకోవిటా మీకు అవశ్యకము.
నేడే ఒక టిన్నును కొనండి!

కార్న్ ప్రోడక్ట్స్ కంపెనీ (ఇండియా) లిమిటెడ్
బొంబాయి 1 కలకత్తా 1

CPG. 1467

## ★ వారు ముగ్గురు ★

తిరితో విరోధము పెట్టుకోడానికి ఎవరికీ ఇష్టం ఉండదు. అలా ఎవరేనా చేస్తే వారి సంసారాన్ని భూస్థాపితంచేసి మరీ నిద్రపోతారు. అందుచేత రంగారావు "సరి లెండమ్మా! వాటిసంగతీనే కనుక్కుంటా. మీరు భయపడకండి" అన్నాడు వూరడింపుగా.

ఇంతలోనే అతనిభార్య కన్నమ్మ వచ్చి అమాంతంగా అతని కాళ్లు పట్టుకొని "మీరాయింటికి వెళ్ళకండి; నన్నూ పిల్లల్ని అర్ధాన్నం చేస్తారా? ఎంకెప్పుడూ మీ మాట కాదనను. అమ్మణ్ణి మీయిష్టమొచ్చిన వాడికే యిచ్చి పెళ్ళిచేసుదుగాని, నేనింకెప్పుడూ పుట్టింటికి పోతానని బెదిరించను, నాకు కాసులు, కంటే అసలేవద్దు. నా మాట వినండి, నాపసుపుకుంకను నిలపండి" అని ఒక లేపేకప్పు మొదలెట్టింది. ఇదంతా చూస్తున్న రంగారావుకు ఏడవాలో, నవ్వాలో తెలియలేదు "సరే, నేను వెళ్లను భారికి రావన్న చేత గెంటిస్తాను సరేనా" అని నెమ్మదిగా ఆమెను ఊరడించి, రావన్నను వున్న సంగతి కనుక్కురమ్మని పంపేడు.

వెళ్ళినరావన్న వెంటనేవచ్చి "ఆరికి మీ కాడ పనుందట. ఆరే వత్తామన్నారు" అన్నాడు. దానితో వూరిలోని జనం అంతా రంగారావు ఇంటిముందర పోగయ్యేరు. కర్రలూ, కత్తులూ పట్టుకొని కొందరూ, విభూతి, రుద్రాక్షమాలలు పట్టుకొని కొందరు; ఆంజనేయ దండకం చదువుతూ కొందరు; కాని అందరు వార వారల నక్కే వున్నారు. రంగారావు మాత్రం నిర్వికారంగా ఈజీ చైరులో కూర్చుని పేపరు చదువుకొంటున్నాడు.

ఆ ముగ్గురు యువతులూ అన్న వేళకి సరిగా రానేవచ్చేరు. కొందరు చదువుతున్న ఆంజనేయదండకం కాని, త్రోవలో చల్లిన విభూతి కాని, వారి రాకను ఆపలేక పోయేయి. రంగారావు వారికి ఎదురుగా వెళ్లి స్వాగతమిచ్చేడు. వారు ముగ్గురూ అరగంటసేపు రంగారావుతో ఏమేమో ఇంగ్లీషులో మాట్లాడి ఎలా వచ్చినవారు అలానే వెళ్లిపోయేరు. వారు దెయ్యాలు కారనీ, మన గ్రామాలపాలిట దేవతలవంటివారనీ, సాంఘిక సేవనే పరమావధిగా పెట్టుకొని మన పల్లెలను బాగుచేయడానికి వచ్చేరనీ, అందుకు గ్రామ మునసబుగారియొక్క అనుజ్ఞ లేందే వీలులేదు కాబట్టి, ఈ మూడురోజులు వుండుకొన్నారనీ, రంగారావు ఎంత చెప్పినా గ్రామస్థుల అనుమానం పోలేదు. సోమమ్మ, కామమ్మ నిశ్చయించుకొన్న దేమిటంటే, రంగారావు ఆ దెయ్యాలకి లొంగిపోయేడని.

* * *

ఆ యిల్లే కాక మరి రెండు యిళ్లు కూడ ఆ దెయ్యాలు వశము చేసుకొన్నాయి. అయిదారుగురు నౌకర్లు కూడ పట్నంనుంచి వచ్చేరు. వారితో కొంత సామాను, ఒక వంటమనిషి, ఒక పనిమనిషి కూడ వచ్చేరు. వారు తెచ్చిన సామాన్లలో చాలమట్టుకు ఆ గ్రామప్రజలు ఏవాడూ చూడనివే. ఆ మూడు యిళ్లకి, ద్వారాలకు రంగులు, గుమ్మాలకు పసుపు, కుంకుమ రాసేరు. పట్నంనుంచి తెచ్చిన పూలకుండీలను ఇళ్ల ముందు అందముగా అమర్చేరు గ్రామస్థుల భయసందేహాలలావున్నా ఈ యిళ్లదగ్గరికి రాకండా వుండలేకపోతున్నారు. ఒకనాటి వుదయాన్న మూడు యిళ్లముందర మూడు రంగుల జండాలు పాతేరు. రంగారావులాటి యువకులు ఎవరో ఒకరిద్దరు వెళ్ళేరు. మూడు ఇళ్ళకీ ముచ్చటగా తెలుగులో వ్రాసిన బోర్డులు కట్టేరు. రవణయ్య పంతులు బళ్లో గుణింతాలు నేర్చుకుంటున్న పిల్లలు ఆ పేర్లను "రామాపుర గ్రామ మహిళా మందిరము", "రామాపుర గ్రామ వైద్యాలయము"; "రామాపుర గ్రామ ఉచిత విద్యాలయము" అని కూడబలుక్కుని చదువుకొన్నారు. ఆ ముగ్గురు యువతులూ అక్కడికి చేరిన పిల్లలందరికీ మిఠాయిలు పంచిపెట్టేరు. "మీరు ఈ స్కూలుకి వచ్చి బుద్ధిగా చదువుకొంటే, మీకు రోజూ ఇలానే మిఠాయి పెడ్తాము" అన్నారు. పిల్లల ఆనందానికి మేరలేదు. "రవణయ్య పంతులు పిలకా హుళాత్; మేమా బళ్లో చదవం హోత్" అని గోలచేసుకొంటూ ఇళ్ళకి వెళ్ళిపోయేరు - కాని; ఏ తల్లిదండ్రులూ తమ పిల్లల్ని ఆ స్కూలుకి పంపడానికి ఇష్టపడలేదు. రంగారావు ఇద్దరు కొడుకులు మాత్రమే వెళ్లుతున్నారు. వారము రోజులలో పట్నంనుండి ఓ పదిమంది పిల్లలు వచ్చేరు. వారి శుభ్రత, తెలివితేటలు చూసిన మీదట గ్రామప్రజలలో సంచలనము ప్రారంభమైంది. "రవణయ్య పంతులు బళ్ళో ఎన్నాళ్లు చదివినా అంతే! చూడు.. నిండా పదిరోజులు కాకమునుపే రంగారావు కొడుకులు ఇంగ్లీషు పేర్లు చదువుతున్నారు; టకటకా లెక్కలు ఎలా చేస్తున్నారో" అని గుసగుసలు బయలుదేరేయి ఇంతకీ కామినీ భూతాలు పెద్దవారిని బాధిస్తాయి కాని పిల్లల్ని ఏమీ చెయ్యవని భూతాల పేరయ్య తీర్మానించేడు. మరునాటినుండి గ్రామంలోని పిల్లలంతా బిలబిలా బయలుదేరేరు కొత్త స్కూలుకి. కొందరు రహస్యంగా వైద్యాలయానికి వెళ్లి మందులుకూడ తెచ్చుకొంటున్నారు. గ్రామంలో క్రమక్రమంగా మార్పు వస్తున్నది. ఇదివరలో వారు ముగ్గురి గురించి వున్న భయం గ్రామస్థుల మనస్సులలోంచి దూరమౌతున్నది కాని సోమమ్మ, కామమ్మ మాత్రం వారి నమ్మకాలను వదలలేదు. వారు ముగ్గురు తప్పక భూతాలేననీ; లేకుంటే ఇంతమందిని ఇలా తమవేపుకు లాక్కోలేరనీ; ఇంక ఈ గ్రామానికి నాశనం దాపురించిందనీ; అడిగినవారితోను అడగనివారితోను చెప్తున్నారు. అంతేకాక రాత్రివేళల కొరివి దయ్యాలు ఊళ్లో తిరుగుతున్నాయని, వారు ముగ్గురు ఆ దెయ్యాలతో ఏదో గుసగుసలాడుతున్నారనీ, ఆ కొరివి దెయ్యాలు మూడుల క్రిందనుంచి తిరుగుతున్నాయి కాబట్టి ఇక అగ్నిభయం గ్రామానికి తప్పదనీ, మరో భీతిని ప్రజలలో రేకెత్తించేరు. గ్రామస్థులందరూ రాత్రయేసరికి గుప్పిటప్రాణాలు పెట్టుకొని కాలక్షేపం చేస్తున్నారు.

కొన్నిరోజులు గడిచేయి ఆ మూడు సంస్థలు - ఆ ముగ్గురి నాయకత్వం క్రింద అభివృద్ధి చెందుతున్నాయి. అవి యిప్పుడిప్పుడే ప్రజల ఆదరాభిమానముల నందుకొంటున్నాయి. ఒకనాటి నిశిరాత్రిలో వూరుమధ్యలో ఇళ్ళు అంటుకొన్నాయి. ఇళ్లను అంటించి పారిపోతూన్న ఒకవ్యక్తిని పట్టుకొన్నారు. ఆ వ్యక్తి దెయ్యమో, మనిషో చూచేతీరిక గ్రామస్థులకేది? వెంటనే ఒక గదిలోవుంచి తాళము వేసి మంటలనార్పడానికి బయలుదేరేరు. గ్రామస్థులంతాకలసి బహుకష్టంతో ఆమంటలను ఆర్పేసరికి తెల్లవారింది. ఆ ఆపద సమయంలో వారు ముగ్గురు చేసినసేవకి, చిన్న, పెద్ద అందరి హృదయాలలోను వారిపట్ల కృతజ్ఞతాభావము వెల్లివిరిసింది. గ్రామస్థులంతా ఐక్యకంఠంతో "రంగారావు చెప్పింది అక్షరాలా నిజం. మీరు ముగ్గురూ మాగ్రామంపాలిట దేవతలు తల్లీ" అన్నారు. తమకృషి ఈనాటికేనా ఫలించి గ్రామస్థులలో మార్పువచ్చినందుకు సంతోషించేరు వారు ముగ్గురు.

గ్రామమంతా చల్లబడి మంటలు ఆరిపోయిన తరువాత ఈ అనర్థానికి కారణమైన ఆవ్యక్తిని, కాదు, కాదు, కొరివిదెయ్యాన్ని గదిలోనుండి బయటికి లాగేరు. ఆవ్యక్తిని చూసి గ్రామస్థులంతా ఆశ్చర్యపోయేరు. దెయ్యాలభయం పోయినందువల్ల పొట్టకూడు పడిపోయిన భూతాలపేరయ్య! ★

శ్రీ వత్స వారి
స్కిన్ డెక్స్
గురదలకు, పుండ్లకు, దర్మవ్యాధులకు
దివ్యాంజనము.